# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

**మంగళవారం, ఫిబ్రవరి 21, 2012**

**13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- I నంబరు -- 5**

**శక సంవత్సరం – 1933, ఫాల్గుణం –2**

**TUESDAY, THE 21st FEBRUARY, 2012**

**13 L.A. IX SESSION, VOL— I No. - 5**

**2 - Phalgun, 1933 - S.E.**

#


**శాసన సభ సచివాలయం**

**పబ్లిక్ గార్డెన్స్**

**హైదరాబాదు – 500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం |

చీఫ్ రిపోర్టర్ ః శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

## (9వ సమావేశం : ఐదవ రోజు)

## మంగళవారం, ఫిబ్రవరి 21, 2012

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

3. సభా కార్యక్రమము
2012-2013 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ

------------

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ**

**మంగళవారం, ఫిబ్రవరి 21వ తేదీ , 2012**

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

SRI P. ASHOK GAJAPATHI RAJU: Good morning, Sir.

MR. SPEAKER: Very nice good morning. I have received adjournment motions.

(Soon after the House began some of the Hon'ble Members belonging to TRS rushed to the Podium of the Hon'ble Speaker and began raising slogans.)

MR. SPEAKER: Please resume your seats. I have got adjournment motions.

(1) The Adjournment Motion given notice of by Sri Etala Rajender garu and others regarding the need to adopt a resolution for formation of separate Telangana State is disallowed.

(2)The Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi garu and others regarding alleged suicide of a Muslim youth in the Old City is disallowed.

(3) The Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding desecration of statues of Dr. B.R. Ambedkar is disallowed.

(4) The Adjournment Motion given notice of by Sri E. Lakshmi Narayana garu regarding alleged harassment of employees of Telangana in the recent strike is disallowed.

(5) The Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the alleged attack on the leaders of CPI (M) is disallowed.

( టిఆర్ఎస్ సభ్యులు '' జై తెలంగాణా జై తెలంగాణా జై జై తెలంగాణా, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంట్‌లో బిల్లు తక్షణమే ప్రవేశ పెట్టాలి '' అంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేయ సాగారు )

మిస్టర్ స్పీకర్ః చర్చలో పాల్గొనండి. I have been repeatedly advising the Members that the adjournment motions disallowed during one day of the Session cannot be given notice of again on some other day of the same Session on the same subject. Please

follow rules and procedures of the House. The adjournment motions given notice of on the same subject earlier are being repeated on a daily basis. Kindly avoid that. Please follow the rules and procedures of the House.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు కొందరు పోడియం వద్దకు వెళ్లి '' మద్యం మామూళ్లపై ఏసిబి నివేదికలు బయట పెట్టాలని'' ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేయసాగారు )

సభలో చర్చ జరగనివ్వండి. అప్పుడు అన్నీ మాట్లాడుకుందాము. దయచేసి చర్చ జరగనివ్వండని కోరుతున్నాను. I thought we began already the week on a nice note and let us go with the business of the House. సభా సమయాన్ని సద్వినియోగం చేసుకోండి. I am only trying to facilitate the business of the House. Every day I am requesting all the Hon'ble Floor leaders to please co-operate. Let us go with the business of the House. We have already lost four valuable days. 11 గంటలకు బిఏసి సమావేశం ఉంది. అప్పుడు చర్చించుకోవచ్చు. మీరు ఏ అంశాలు అంటున్నారో వాటిపై క్లారిటి ఇచ్చుకుందాము.

( పోడియం వద్ద ఉన్న కొందరు టిఆర్ఎస్ సభ్యులు '' విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, హోమ్ మినిస్టర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి '' అని నినాదాలు చేయసాగారు )

Always opportunity is there for you. Please utilize this forum for discussion.

(Unabated interruptions)

I have already told you that we can discuss all these issues on a priority basis in the BAC. I am only appealing to the Hon'ble Floor leaders to ask their members to resume their seats. Let us go on with the business of the House. This is Question-Hour.

(Continuous interruptions)

MR. SPEAKER: Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి)ః తమ ద్వారా ఫ్లోర్ లీడర్స్ అందరిని కోరుతున్నాను. 13వ తేదీ నుండి ఈ రోజు వరకూ ప్రశ్నోత్తరాల సమయం, ప్రజలకు సంబంధించిన అంశాలు, ఏ విషయాల గురించి చర్చ జరగలేదు. అన్నీ చర్చించుకోవాలని మా ఉద్దేశ్యం. అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ని కోరుతున్నాను. సభ సజావుగా జరపడానికి అందరూ సహకరించవలసిన బాధ్యత వారి మీద ఉంది. గౌరవ శాసన సభాపతి, ఫ్లోర్ లీడర్స్ సమావేశంలో చెప్పడం జరిగింది. We are ready for any discussion when time is allotted and if the opposition members come in a proper form. We have already told them. ఆ రోజు వారు సహకరించలేదు. మేము ముందుకు వచ్చినప్పటికీ వారు సహకరించకపోవడం బాధాకరం. సభను స్టాల్ చేయడం కాదు. సభలో ముందు చర్చ జరగనివ్వండి. అప్పుడు అన్నీ మాట్లాడుకుందాము. దయచేసి చర్చ జరగనివ్వాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Please co-operate. Let us finish the Question-Hour. సభా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచిది. I am appealing to all the Hon'ble Members to please resume their seats. Let us go with the business of the House.

(Slogans continued)

Please co-operate. Let me run the House.

(Repeated interruptions)

The House is adjourned for half-an-hour.

(The House then adjourned at 9.09 A.M)

మ.12.40

( సభ విరామానంతరం గం.12.42ని.లకు తిరిగి సమావేశమైంది. అధ్యక్ష స్థానంలో గౌరవ శాసన సభాపతి ఉన్నారు.)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

('తెలంగాణా రాష్ట్ర సమితి' సభ్యులు కొంత మంది పోడియం వద్దకు వచ్చి 'తెలంగాణాపై తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి' 'విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి' అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.)

(అంతరాయం)

(MIM Members trooped into the well of the House raising slogans to close all History Sheets and Rowdy Sheets against the first time offenders)

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): اسپیکر صاحب! حکومت نے ایک سال پہلے اسی ہاؤز میں وعدہ کیا تھا کہ سب history sheets اور rowdy sheets کو بند کردیا جائے گا، لیکن آج تک ان کیسوں کو withdraw نہیں کیا گیا۔ اسی کی وجہ سے ہمارے ایک نوجوان نے پرسوں خودکشی کرکے اپنی جان گنوادی۔

جناب اسپیکر (Mr.Speaker): مہربانی کرکے آپ لوگ پہلے بیٹھئے۔

('తెలంగాణా రాష్ట్ర సమితి' సభ్యులు కొంత మంది పోడియం వద్దకు వచ్చి 'తెలంగాణాపై తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి' 'విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి' అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.)

(interruptions)

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Sir, you kindly recollect that an assurance was given on the Floor of this House last year that History Sheets and Rowdy Sheets against all the first time offenders will be closed.

MR.SPEAKER: I do recollect on this. I have directed the Government. The Hon'ble Minister for Home will have a meeting with you. She will address all the issues. We are trying all our best to see that you are not put to any inconvenience.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! ہاؤز میں ایک سال پہلے assurance دئے جانے کے باوجود آج تک اس پر کوئی عمل آوری نہیں کی گئی ہے۔ ہاؤز میں promise کرنے کے بعد تو اس پر عمل آوری ہونی چاہئے تھی۔

جناب اسپیکر (Mr.Speaker): اویسی صاحب! حکومت آپ کو سارا information دینے کے لئے تیار ہے۔ حکومت کی جانب سے منسٹر صاحب اس بارے میں بات کریں گے۔ اس کے بارے میں پہلے حکومت کی جانب سے بات تو ہونی چاہئے۔

(interruptions)

('తెలంగాణా రాష్ట్ర సమితి' సభ్యులు కొంత మంది పోడియం వద్దకు వచ్చి 'తెలంగాణాపై తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి' 'విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి' అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.)

(interruptions)

SRI AKBARUDDIN OWAISI: Sir, you have to come to our rescue. It has been one full year when Government gave an assurance on the Floor of this House that all cases against the first time offenders will be closed. Sir, you have to give suitable directions to the Government in this regard.

MR.SPEAKER: Mr. Owaisi, you have to at least give a chance to the Government to respond.

SRI AKBARUDDIN OWAISI: Sir, police harassment is still going on.

MR. SPEAKER: Owaisi sab, the Government is ready to talk to you.

SRI AKBARUDDIN OWAISI: Sir, there is no need for further discussion. It was only after thorough discussion last year that Government came forward and gave an assurance that all cases against the first time offenders would be withdrawn. But the same has not been implemented till date. Sir, is there no sanctity for the assurance given on the Floor of this House?

MR.SPEAKER: Owaisi sab, any assurance given on the Floor of the House will definitely have sanctity. There is no doubt about it. I have requested the Government in this regard. Government will have a discussion with you. Whatever assurance has been given, Government is ready to talk to you and is ready to provide you all the required information.

(‘తెలంగాణా రాష్ట్ర సమితి’ సభ్యులు కొంత మంది పోడియం వద్దకు వచ్చి ‘తెలంగాణాపై తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి‘ ‘విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి‘ అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.)

MR.SPEAKER: I have tried my best by convening the meeting of the BAC. This House belongs to everybody. Minister garu!

(interruptions)

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రోడ్లు, భవనాల శాఖా మంత్రి) : అధ్యక్షా, టి.ఆర్.ఎస్. మరియు ఎ.ఐ.ఎమ్.ఐ.ఎమ్. సభ్యులను మీ ద్వారా కోరేదేమంటే, వారి వారి స్థానాల్లోకి వారు వెళ్లి కూర్చొంటే, ప్రభుత్వం తరపున చెప్పదలచుకొన్నది నేను చెపుతాను. వారంతా సహకరించాల్సిందిగా కోరుతున్నాను. నేటికి సమావేశాలు ప్రారంభమై ఐదు రోజులౌతోంది. శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయని, అన్ని పక్షాలు అనేక విషయాలపై ఇక్కడ చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకొంటారని ప్రజలు ఎంతో ఆత్రుతతో, ఆశక్తితో ఎదురు చూస్తున్న విషయం మనందరకు తెలుసు. సభను ఉద్దేశించి గవర్నర్‌గారు ప్రసంగిస్తే,

దాని విషయమై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై, ముఖ్యమంత్రిగారు రిప్లై చేయాల్సిన అవసరం ఉంది. సంప్రదాయం ప్రకారం ప్రభుత్వానికి ఇది పాలసీ డాక్యుమెంట్ లాంటిది.

మ. 12.50

సార్, నేను మళ్లీ మీ తరపు నుంచి విజ్ఞప్తి చేస్తున్నాను. అత్యంత ముఖ్యమైన చర్చ ఇది. శాసనసభలో ఒక సంవత్సరానికి సంబంధించిన పాలసీ డాక్యుమెంట్ అయినటువంటి గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానమిది. దీనిపై జరిగే చర్చలో అన్ని పక్షాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దానిపై జరిగే చర్చలో పాల్గొని మీరు అనేక విషయాలపై సూచనలు చేయమని కోరుతున్నాను. నాలుగు రోజులుగా మీరు లేవనెత్తుతున్న అన్ని అంశాలు అందులో చర్చించటానికిఅవకాశం కూడా ఉంది. దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పటానికి సిద్ధంగా వుంది. ఊరికనే మీరు హౌస్‌ను స్టాల్ చేయాల్సిన అవసరం లేదు. మీరు మాటాడాల్సిన విషయాలన్నీ ఆ చర్చలో పాల్గొని మాట్లాడవచ్చు. గవర్నమెంటు ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో ఏవైతే ఇస్యూస్ గురించి అస్యూరెన్సెస్ ఇచ్చిందో వాటి గురించి ప్రభుత్వం ఈ సభలోనే సమాధానమిస్తుంది. వాటికి సంబంధించిన స్టేటస్ గురించి సంబంధిత పార్టీలకు తెలియజేయటం జరుగుతుంది. దయచేసి సభ జరగడానికి సహకరించమని కోరుతున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: Owaisi sab! Do you want a re-assurance or a commitment by the Government? Both have been given by the Government. You must co-operate.

SRI AKBARUDDIN OWAISI: Sir, we just want the history sheets and the rowdy sheets to be closed against the first time offenders.

(పోడియం వద్ద నున్న తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు "జై తెలంగాణా జై జై తెలంగాణా "అంటూ గట్టిగా నినాదాలు కొనసాగించారు. అదే సమయంలో పోడియం వద్ద నున్న ఎమ్ఐఎమ్ సభ్యులు సభకు చేస్తూ తీవ్ర అంతరాయం కలిగించసాగారు . అదే సందర్భంలో తెలంగాణా తెలుగుదేశం ఫోరం సభ్యులు కూడా తమ స్థానాల వద్ద నిలబడి ప్లకార్డులు ప్రదర్శిస్తూ తెలంగాణా ఉద్యమ కారులపై వున్న కేసులను ఎత్తివేయాలంటూ నినాదాలు కొనసాగించారు)

SRI AKBARUDDIN OWAISI: Sir, it has been one year when the Government gave an assurance on the Floor of this House that all cases against the innocent would be withdrawn. But no action whatsoever has been taken in this

regard so far. Sir, day before yesterday, one youth committed suicide. If we still keep quiet, these types of incidents will recur.

MR.SPEAKER: Owaisi sab, I will ask the Government to respond.

SRI AKBARUDDIN OWAISI: Sir, you should come to our rescue.

MR.SPEAKER: Owaisi sab, at least you resume your seat, please sit down. I am worried about your health. I will ask the Minister for Home to reply. I am assuring you Mr.Owaisi, please sit down.

(తెలుగుదేశం, తెలంగాణారాష్ట్ర సమితి, ఎమ్ఐఎమ్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం )

శ్రీమతి పి.సబిత ః అధ్యక్షా.......

(తెలుగుదేశం, తెలంగాణారాష్ట్ర సమితి, ఎమ్ఐఎమ్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం )

శ్రీమతి పి.సబిత (హోం శాఖా మంత్రి) ః అధ్యక్షా, తెలంగాణా ఉద్యమంలో కావచ్చు సమైక్యాంధ్ర ఉద్యమంలో కావచ్చు విద్యార్థులు, ఉద్యమకారుల మీద పెట్టిన కేసుల ఎత్తివేత విషయంలో ఆ రోజున ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కేసులను అంచెల వారీగా ఎత్తివేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఆ మేరకు కేసులను అంచెలవారీగా ఎత్తివేయడం జరుగుతుంది. ఆ రోజున గౌరవ శాసనసభ్యులు శ్రీ అక్బరుదీన్ ఒవైసీ గారు ప్రస్తావించిన కేసుల ఎత్తివేతకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు హైదరాబాదుకు సంబంధించిన కేసుల విషయాన్ని పరిశీలించమని చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన అస్యూరెన్స్ మేరకు ఈ వారంలో గౌరవ సభ్యులు ఒవైసీ గారిని మరియు సంబంధిత అధికారులను పిలిపించి ఆయా కేసుల పరిస్థితి గురించి చర్చించి వాటి ఎత్తివేత అంశాన్ని ప్రాసెస్ చేసి తొందరలోనే వాటిని ఎత్తివేసే ప్రయత్నం చేస్తాము.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI: Sir, you have to come to our rescue. An assurance given on the Floor of the House should hold some sanctity. Sir, you should give a time frame, that will be enough for us. We will resume our seats.

MR.SPEAKER: Yes, any assurance given on the Floor of the House will definitely hold sanctity. Government will live up to its commitment. I request all the Floor Leaders to come to the rescue of the Chair. We must run the House. Anything you want to be debated, kindly debate on it. Mr.Owaisi, the Minister for Home will have a meeting with you. She has already assured you that she will provide you all the information. Government will try its best to keep up the

assurance given by the Hon'ble Chief Minister. ఆ కేసులను పరిశీలించి దశల వారీగా ఎత్తివేసే ప్రయత్నం చేస్తామని మంత్రి గారు చెప్పారండీ.....

(INTERRUPTIONS)

మ. 1.00

(INTERRUPTIONS FROM AIMIM MEMBERS CONTINUED)

MR.SPEAKER: Let us initiate General Discussion on the Budget.

## సభా కార్యక్రమము

## 2012-2013 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం - దక్షిణం): అధ్యక్షా, 2012-13 సంవత్సరానికి మన రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు గౌరవ ఆనం రామనారాయణ రెడ్డి గారు ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి బడ్జెట్‌ను నేను పూర్తిగా బలపరుస్తున్నాను. కిరణ్ కుమార్ రెడ్డిగారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ఉపాధి కార్యక్రమాలన్నిటిని ముందుకు తీసుకు వెళ్లడానికి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాల ప్రజానీకానికి కావలసిన కార్యక్రమాలు చేయాలంటే శక్తివంతమైన బడ్జెట్ ప్రవేశ పెట్టాలనే లక్ష్యంతో లక్షల కోట్లల పై చిలుకు ఉన్న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన ఆనం రామ నారాయణ రెడ్డి గారిని నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. ఆనం రామ నారాయణ రెడ్డిగారు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రిగా రెండవ సారి ప్రతిష్టాత్మకమైన బడ్జెట్‌ను శాసన సభలో ప్రవేశ పెట్టి ఆంధ్ర రాష్ట్ర ప్రజల అభిమానాన్ని, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారి దూరదృష్టిని, ఆలోచనను ....

(పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు ''ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి'' అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! منسٹر صاحب نے بے قصور نوجوانوں کے خلاف کھولے گئے history sheets اور rowdy sheets بند کرنے کے بارے میں کچھ نہیں کہا۔ ان کیسوں کو کب تک withdraw کیا جائے گا صاحب؟ آپ بولئے کہ آپ کتنے دن میں اس پر عمل آوری کریں گے۔

جناب اسپیکر (Mr.Speaker): اس سلسلہ میں ہوم منسٹر آپ سے ایک میٹنگ کریں گے۔

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! اس سلسلہ میں ہماری سی ایم صاحب سے ملاقات ہوئی، لیکن ہمارا مسئلہ حل نہیں ہوا۔ ہوم منسٹر سے مل کر ہم کیا کریں گے؟ صاحب! حکومت سے History Sheets اور Rowdy Sheets بند کرنے کے لئے کہہ دیجئے بس اتنا کافی ہے۔

MR.SPEAKER: Minister for Home will call for a meeting on this particular issue by Friday of this week giving a complete status report on rowdy sheets and history sheets and also come up with the time frame so that all these cases can be withdrawn. By Friday, the Minister for Home will call for a meeting. The Chair has given a direction to the Government. You must be satisfied.

(పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు ''విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలి'' అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః విద్యార్థుల కేసులకు సంబంధించి హోమ్ మినిస్టరుగారు మీకు స్టేటస్ రిపోర్టు ఇస్తారు.

The Chair is exhausted. I have tried all means to work out a solution for the House to run. I think the Floor Leaders should come to the rescue of the Chair.

(PANDEMONIUM PREVAILED)

We cannot run the House like this.

The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(Then the House adjourned at 1.04 p.m. to meet again at 9.00 a.m. on Wednesday, the 22nd February, 2012.)